www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023

5

చిత్తూరు

ఏకాగ్రతతో చదివితే గణితం చాలా సులువు

చిత్తూరు అర్బన్: ఏకాగ్రత పట్టుదలతో చదవడం అలవాటు చేసుకుంటే గణితం చాలా సులువుగా నేర్చుకోవచ్చని జన విజ్ఞాన వేదిక మ్యాస్ ఫోరం కన్వీనర్ విద్యార్థులకు తెలిపారు. బుధవారం స్థానిక సంతపేట నాగాలమ్మ గుడి సమీపంలోని బందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన గణితం పై అవగాహన కార్యక్రమం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుందని పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి తెలిపారు. కార్యక్రమం చివరిలో అతిథులను కరస్పాండెంట్ సన్మానించారు.

కార్మికుల దీక్షకు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మద్దతు

బకాయి వేతనాలు చెల్లించాలి : వాడ గంగరాజు

విజయ డెయిరీ కార్మికుల దీక్షకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

జిల్లా కేంద్రంలో ఉన్న విజయ డెయిరీని పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం మూసివేశారని, అందులో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్‌చేశారు. బుధవారం డెయిరీ వద్ద కార్మికులు వారి కుటుంబ సభ్యులతో నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఎం మద్దతు ప్రకటించింది. వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం సహకార రంగాన్ని నిర్వీర్యం చేశాయన్నారు. విజయ డెయిరీని మూసేసి అమూల్‌కు పగ్గాలు అప్పగించారన్నారు. పాదయాత్రల సందర్భంగా విజయ డెయిరీని పున్నప్రారంభిస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి, గుజరాత్ కంపెనీ అమూల్‌కు అప్పగించడం దుర్మార్గమన్నారు. కార్మికుల బకాయి వేతనాలు ఇవ్వకుండా అమూల్‌కు అప్పగించడం ఏంటని ప్రశ్నించారు. కార్మికుల కుటుంబాల్లో జీవనం గడవడం కష్టంగా మారిందని, ఇప్పటికే 25 మంది కార్మికులు మృతిచెందారన్నారు. ఉన్న కార్మికులనైనా ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. విజయ డెయిరీని గుజరాత్ సంస్థ అమూల్‌కు అప్పగించడంలోకేంద్ర ప్రభుత్వం పాత్ర కీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, జిల్లా ఉపాధ్యక్షులు జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

18నుంచి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - ఐరాల

సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 8 వరకు జరుగు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. బుధ వారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జిల్లా కలెక్టర్, ఎస్.పి.వై.రిషాంత్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఎం.ఎస్. బాబు, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ల తో కలిసి రెవెన్యూ, పోలీసు, ఫైర్, హెల్త్ ఇతర సంబంధిత శాఖలతో సమన్వయసమావేశాన్ని కాణిపాక పరిపాలన భవనం లోని సమావేశపు మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా లో ప్రసిద్ధి చెందిన పవిత్రపుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి అక్టోబర్ 8 వరకు జరగనున్న నేపథ్యం లో ఇందుకు సంబంధించి సంబంధిత శాఖలు పగడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయ వంతం గా చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. బ్రహ్మోత్సవాలు నిమిత్తం వచ్చే భక్తులకు అత్యంత పకడ్బందీగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు సంతప్తి స్థాయిలో స్వామి వారి దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలనన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని శాఖల అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబర్ 08573-

281281 అని తెలిపారు. దీనికి అను బంధంగా అన్ని శాఖల అధికారులు మూడు షిఫ్టు ల లో విధులు నిర్వర్తించేలా సిబ్బంది ని కేటాయించాలన్నారు. పారిశుద్ధ్యం, తాగు నీరు, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా భక్తుల సదుపాయాల పరంగా ఎటువంటి అసౌకర్యం జరిగినకమాండ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందేలా తద్వారా సంబంధిత శాఖలకు సమాచారం వెళ్లి చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేయడం జరుగుతుందనన్నారు. ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగు తున్నదని తెలిపారు.

ప్రధానంగాబ్రహ్మోత్సవాలలో ఈనెల 18 వతేది వినాయక చవితి రోజున, ఈనెల 25 వ తేదీ రథోత్సవం రోజున, అక్టోబర్ 5వ తేదీ కల్పవక్ష వాహనం రోజున, ఏడవ తేదీ పుష్ప పల్లకి రోజున, 8వ తేదీ తెప్పోత్సవం రోజున ఉదయం 4 గం. ల నుండి రాత్రి 11 గంటల వరకు స్వామివారి దర్శన భాగ్యం ఉంటుందని, మిగిలిన రోజుల్లో ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్వామి వారి దర్శనం చేసుకోవచ్చు అని ఈ విషయాన్ని భక్తులు గుర్తించాలని తెలిపారు.

ఎస్పీ మాట్లాడుతూ భక్తుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్ల నిర్వహణ చేపట్టాలని, క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీరు, మజ్జిగ అందించేలా ఏర్పాట్లు చేయాలని బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పూతలపట్టు శాసనసభ్యులు ఎం.ఎస్. బాబు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈసారి భక్తుల రద్దీని బట్టి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని ప్రభుత్వం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని బాగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు .కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అందరి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబరు 18 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహించు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశం లో జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిపిఓ లక్ష్మి చిత్తూర్ ఆర్డీవో రేణుక, ఏ ఈ ఓ కప్తాన్‌రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి సూపరింటెండ్లు ,తహసీల్దార్ సుశీల, ఎంపీడీఓ నాగరాజు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ.కోట్ల విలువ చేసే భూఆక్రమణలపై...

మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ

- కాన్వాయ్‌ని అడ్డుకున్న మహిళలు
- బయటపడిన వైసిపి గ్రూపులు

ప్రజాశక్తి - శాంతిపురం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చంద్రబాబు సొంత నియోజకవర్గమైన గుడిపల్లి మండల పర్యటన సందర్భంగా శాంతిపురం మండలం మొరసనపల్లి వద్ద నిరసన సెగ తగిలింది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడని అధికార పార్టీకి చెందిన సర్పంచి జగదీష్, ఎంపిటిసి సభ్యుడు ఆర్ముగం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. వారం రోజులుగా ఈ సమస్యపై రెవెన్యూ అధికారులకు, కుప్పం ఇన్‌ఛార్జి ఎంఎల్‌సి భరత్‌కు విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోవడంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తెలియజేయాలని మొరసనపల్లి పంచాయతీ మహిళలు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌సి భరత్ మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తామని తెలపడంతో నిరసన విరమించారు. అయితే మంత్రి కాన్వాయ్ ఆగకుండా వెళ్లిపోవడంతో ఆగ్రహించిన సర్పంచి, ఎంపిటిసిలు ప్రజలతో కలిసి మరోసారి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రాళ్లబూదుగూరు ఎస్ఐ అక్కడకు చేరుకుని తిరుగు ప్రయాణంలో మంత్రి వద్ద మాట్లాడే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి నిరసన విరమింపజేశారు. అనంతరం తిరుగు ప్రయాణంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మొరసనపల్లి పంచాయతీ సర్పంచి, ఎంపిటిసిలతో మాట్లాడారు. బుల్లెట్ దండపాణి, రామచంద్రన్‌లు కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తున్నారని, ఆ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించుకునేందుకు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న మంత్రిపెద్దిరెడ్డి సమస్యను వెంటనే పరిష్కరించాలని కుప్పం ఆర్డీవో, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఏదిఏమైనా ఈ ఘటన కుప్పంలోని రెండు గ్రూపుల విబేధాలను బహిర్గతం చేసింది.

చంద్రబాబుకు మద్దతుగా దీక్షలు

మేముసైతం..!

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

చంద్రబాబు రిమాండ్‌ను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసన దీక్షలు జరిగాయి. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిరసనదీక్ష సాయంత్రం వరకూ చేపట్టారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని, ఏమాత్రం సంబంధం లేకపోయినా కేసులో ఇరికించారని వక్తలు ఉద్ఘాటించారు.

కోటలో... నిరసన దీక్ష కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి వాకా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష జరిగింది. **శాంతిపురంలో..** సైకో జగన్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను, అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వక్తలు అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా చేస్తారన్నారు. 23 పంచాయతీల్లోని నేతలు, కార్యకర్తలు, అభిమానులు దీక్షల్లో పాల్గొన్నారు. ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు, వివి నాగరాజ్, విజయరామరెడ్డి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. **గంగాధరనెల్లూరులో..** రాజకీయ కక్షతోనే వైసిపి కుట్ర పన్నిందని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పాచిగుంట మనోహర్‌నాయుడు ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో టిడిపి రిలే దీక్ష నిర్వహించారు.నేతలు క్రిష్ణమనాయుడు, వెంకటేష్, శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్, దేవసుందరం పాల్గొన్నారు. **శ్రీకాళహస్తిలో...** తొట్టంబేడు మండలంలోని ఇలగనూరులో రిలేదీక్ష చేపట్టారు. చంద్రబాబు అరెస్టు జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందిన వెంకటరమణ చిత్రపటానికి నివాళి అర్పించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల

వెంకట సుధీర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎలు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య, నాయకులు గాలి మురళీనాయుడు, గాలి చలపతినాయుడు, దశరథాచారి పాల్గొన్నారు. పలమనేరులో.. అంబేద్కర్ సర్కిల్ వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. పార్టీ అధ్యక్షులు నాగరాజురెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు మల్లీశ్వర్‌రెడ్డి, సుబ్రమణ్యం పిళ్లై, రామ్మూర్తినాయుడు, సెల్వరాజ్, వెంకటమునిరెడ్డి నాయకత్వం వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబును విడుదల చేసేంత వరకూ రిలే నిరాహారదీక్ష కొనసాగిస్తామని తెలిపారు.

న్యాయవాదుల నిరసన

నారా చంద్రబాబునాయుడుని అకారణంగా అరెస్టు చేసి నిర్బంధించినందుకు నిరసనగా తిరుపతి లోని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దినకర్ మాట్లాడుతూ బాబు పై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని, వాళ్ళ సైకో పరిపాలనకు ఇది నిదర్శనమని, ఏ నేర చరిత్ర లేని చంద్రబాబు నాయుడు మీద, ఏదో ఒక నేరం కావాలనే వేయాలని చేసేటువంటి ప్రయత్నమే తప్ప చంద్రబాబు నాయుడు కి ఎటువంటి సంబంధం లేని కేసులో అరెస్ట్ చేయడం ఘోర తప్పిదమని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శులు రమణ , వసుమతి, తిరుపతి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బాలకృష్ణమ నాయుడు , తిరుపతి అధ్యక్షులు వేణుగోపాల్ , సీనియర్ న్యాయవాదులు మోహన్, గొట్టి సుబ్రమణ్యం , గజేంద్ర, ఆదినారాయణ, ఉమాపతి, రవిచంద్ర, మునెయ్య, శివకుమార్, కొర్రపాటి శ్రీనివాస్, శ్రీధర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- చిత్తూరు

యువతతో పాటు ఇతరులు హెచ్ఐవి – ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎయిడ్స్, క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ సూచించారు. యూత్ ఫెస్ట్ – 2023 ను పురస్కరించుకొని బుధవారం ఉదయం చిత్తూరు నగరంలో రెడ్ రిబ్బన్ – మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక మెసానికల్ క్రీడా మైదానం నుంచి పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు మూడు కిలోమీటర్ల పాటు

రెడ్ రిబ్బన్ మారథాన్‌లో డాక్టర్ వెంకటప్రసాద్

మారథాన్ (నడక) కార్యక్రమాన్ని నిర్వహించారు. మారథాన్ ను డాక్టర్ వెంకట ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరానికి చెందిన 10 నుంచి 20 సంవత్సరాల లోపు యువతీ యువకులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మారథాన్ కార్యక్రమంలో బాలురు, బాలికల విభాగం నుంచి ఉత్తమ ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతిగా రూ 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ 7వేలు, తతీయ బహుమతిగా రూ 5 వేల రూపాయలు చొప్పున నగదును అందజేశారు.

15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింట సర్వే

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఒక్కరూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి సి ఎస్,జవహర్ రెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ బాబు లతో కలసి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల, వైద్య ఆరోగ్య శాఖ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్ల తో ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ, మెప్మా పీడీ రాధమ్మ, ఐసీడీఎస్ పిడి నాగశైలజ పాల్గొన్నారు. 45 రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే 15వ తేదీ ఉదయం ఏడు గంటలకు మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రధానంగా 30 సంవత్సరాల పైబడినవారిపై దృష్టి పెట్టాలన్నారు.

లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలను పూర్తి చేయండి : కమిషనర్

చిత్తూరు అర్బన్ : నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలను పూర్తిచేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ హౌసింగ్ అధికారులు, నోడల్ అధికారులు, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక పరిధిలోని లేఔట్లకు సంబంధించి ఈ వారాంతానికి 140 స్టేజ్ కన్వర్షన్లు, 40 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. మేస్త్రీలను అందుబాటులో ఉంచడం, నిర్మాణ సామాగ్రి సమకూర్చడంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. హౌసింగ్ అధికారులు, నోడల్ అధికారులు, అమినిటీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

జనబాహుళ్యంలోకి అన్నమయ్య సంకీర్తనలు

'శ్రీ వేంకటేశ పదములు' పుస్తకావిష్కరణ సభలో భూమన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

సమాజంలోని కుల వివక్షను 600 సంవత్సరాల క్రితమే వ్యతిరేకించి పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని తన సంకీర్తనల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసిన తాళ్ళపాక అన్నమాచార్యుల సంగీతామతాన్ని మరింతగా జనబాహుళ్యం లోకి తీసుకెళతామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. మహతి ఆడిటోరియంలో బుధవారం తిరుమల- తిరుపతి దేవస్థానముల ధార్మిక ప్రాజెక్టులు, శాంతా వసంతా ట్రస్టు హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన" శ్రీ వేంకటేశ పదములు" పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తాళ్లపాక అన్నమాచార్యుల 600 జయంతి ఉత్సవాలను గతంలో తాను చైర్మన్ గా ఉండగా తాళ్లపాక గ్రామంలో అత్యద్భుతంగా జరిపామని చెప్పారు. 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. అన్నమాచార్యులు రచించిన 32 వేల సంకీర్తనల్లో 12వేలు మాత్రమే లభించాయన్నారు. వీటిని మరింతగా జన బాహుళ్యంలోకి తీసుకుని వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. టీటీడీఅన్నమాచార్య ప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఈ దిశగా మరింత బాధ్యతగా పని చేస్తుందని చెప్పారు. నిరంతరం సామాజిక, ఆధ్యాత్మిక సేవలో తలమునకలై ఉండే డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నమయ్య సంకీర్తనలను పుస్తక రూపంలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లడం అభినందనీయమన్నారు. ఆయన కు స్ఫూర్తినిచ్చిన జర్మన్ రచయిత స్టీఫన్ త్సయిక్ రచించిన "విరాట్" పుస్తకాన్ని తాను అనేకమార్లు చదివానన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఈ పుస్తకాన్ని 25 వేల కాపీలు తెలుగులో ముద్రించి ఉచితంగా అందిస్తానని ఆయన ప్రకటించారు.టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ, అన్నమయ్య సంకీర్తనలు చదివి అర్థం చేసుకుంటే వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలన్నీ అర్థమైనట్లేనన్నారు. అవకాశం ఉన్నన్ని సంకీర్తనలకు బాణీలు కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ వరప్రసాద్ రెడ్డి తంజావూరులైబ్రరీలో ఉన్న సంకీర్తనలను సేకరించి ప్రత్యేక బందం ద్వారా వాటిని పరిష్కరించి పుస్తక రూపంలో తేవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో శాంతా వసంతా ట్రస్ట్ హైదరాబాదు వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ విభూషణ్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి, టీటీడీ జేఈవో సదా భార్గవి, గ్రంథ పరిష్కారకర్తలు వేటూరి ఆనందమూర్తి, సాయి కష్ణ యాచేంద్ర, టీటీడీ ఆస్థాన గాయకులు గరిమెళ్ళ బాలకష్ణ ప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ళ విభీషణ శర్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : ఎంఎల్ఏ

చిత్తూరు అర్బన్ : నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నగర పాలక అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ లతో కలిసి శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో గడపగడపకు మన ప్రభుత్వం, సాధారణ నిధులతో చేపట్టిన పనులు, 15వ ఆర్థిక సంఘంతో చేపట్టిన పనులపై సమీక్షించారు. "గడపగడపకు మన ప్రభుత్వం" నిధులతో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. పనులకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి, టెండర్ల స్థాయిలో ఎన్ని ఉన్నాయి, టెండర్లు పూర్తయిన వాటిని సత్వరం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించి బిల్లుల ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అధిక ప్రాధాన్యత ఉన్న పనులపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. హైరోడ్డు విస్తరణ చేపట్టాలని, స్మార్ట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో

పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని, డ్రైనేజీలో పూడిక తొలగించే పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లు, దుకాణాలకు సంబంధించి రెవెన్యూ వసూళ్లు పూర్తిస్థాయిలో చేపట్టి ఆదాయాన్ని పెంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ గోవర్ధన్ పాల్గొన్నారు.

వైయస్సార్ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

యదమరి : వైయస్సార్ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని యాదమరి వ్యవసాయ అధికారి పి చరిత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయం నందు నూతనంగా పట్టాదార్ పాసు పుస్తకాలు మంజూరైన రైతులు 13వ తేదీ నుంచి వైయస్ ఆర్ రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం రైతులు పాసుబుక్ ,ఆధార్ జిరాక్స్ కాపీ లు,ఫోన్ నంబర్ తీసుకొని మీ రైతు భరోసా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులు కలసి మీ వివరాలు రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేసుకోవాలని కోరారు

పేదల అభివృద్ధే జగనన్న లక్ష్యం

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి -కార్వేటినగరం: పేదల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం సర్పంచులు గుణవతి లోకనాధం నాయుడు , నవీన, వైఎస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ముక్కరవానిపల్లి, కత్తెరపల్లి పంచాయతీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేలపైనే నా నడక, పేదలతో నా ప్రయాణం పెత్తందారులతోనే నా పోరాటం అన్న నినాదంతో ముందుకొస్తున్న జగనన్నను 2024 ఎన్నికల్లో ఆదిరించాలని పిలుపు నిచ్చారు. రాక్షస మనస్తత్వం ఉన్న వారి మాటలు నమ్మితే సంక్షేమ పథకాలు దూరమవుతాయన్నారు. ప్రతి ఇంటికీ లక్ష నుంచి 5 లక్షల వరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. నాలుగు సంవత్సర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కరించిన ఘనత కూడా జగనన్నదేనని అన్నారు. సీఎంగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులైన ప్రజలు ఇంటింటా కర్పూర హారతులు, నాయకులు పోటీ పడి పూల వర్షం కురిపిస్తూ స్వాగతి స్తున్నారన్నారు. ఈ క్రమంలో భాగంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాలు, గ్రామాల అభివృద్ధి చేసిన జగనన్నను ఎప్పటికీ మరచి పోమని, ఆయన వెంటే ఉంటామని మంత్రికి హామీ ఇచ్చారు. ముక్కరవానిపల్లి ఎఎడబ్ల్యూ గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామానికి సీసీ రోడ్డు, పక్కాగృహాలు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన మంత్రి

అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులు ఎందరున్న పక్కాగృహాలు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గంగమాంబాపురం, కత్తిపల్లి గ్రామాల్లో విద్యుత్ లైన్లు ఇళ్లపై ఉందని తొలగించాలని, కత్తెరపల్లి బీసీ కాలనీలో 99 కేవీ లైన్లు ఇళ్లపై ప్రమాదకరంగా ఉందని మంత్రికి చెప్పడంతో వెంటనే తొలగించాలని ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని విద్యుత్ ఏఈ రియాజు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగమాం బాపురం, కత్తెరపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి యూనిఫాపమ్‌లు, ట్యాబ్‌లు, అమ్మ ఒడి పథకాన్ని ఎవరు ఇస్తున్నారని అడగడంతో విద్యార్థులు జగన్‌మామయ్య ఇస్తున్నాడని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, వైసిపి నాయకులు కృష్ణ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, పట్టాభిరెడ్డి, మురాజీరెడ్డి, సతీష్, సుబ్రమణ్యం, కుప్పయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి,పురంధర్, ధనంజయవర్మ, మురళీకృష్ణారెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, చందురాజు , అధ్యక్షుడు లోకనాధరెడ్డి, ఎంపీటీసీలు, శ్రీనివాసులురెడ్డి, దేశమ్మ, సర్పంచ్(ఎంఎం విలాసం) పవన్, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, మునికృష్ణ, పద్మనాభరెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, తహశీల్దార్ రవికుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పలుపురు పాల్గొన్నారు.

అధ్యాపకునికి అభినందనలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురు కుప్పంలో పనిచేస్తున్న తెలుగు అధ్యాపకులు ఎ. చంద్రబా బు ఇటీవల విజయవాడలో నిర్వ హిం చిన అంతర్ జిల్లా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడల్లో 200 మీటర్ల ఈత పోటీలో ప్రథమ స్థానం సాధించారు. తద్వారా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద ఆయనను బుధవారం అభినందించారు. విద్యార్థు లు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలని హితవు పలికారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు వారిని అభినందించారు.

ఆలయ కుంభాభిషేకంలో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- గుడిపల్లి: రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి బుధవారం మండ లం లోని మల్లప్ప కొండ స్వర్ణ మల్లప్ప స్వామి ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్నారు. స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు పలమనేరు ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్సీ భరత్ గారు,ఎంపీ .ఎన్ రెడ్డప్ప , రేస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, జడ్పిటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవా రం 104 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిం చామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 6,7, 8 తరగతులు చదువు తున్న విద్యార్థులకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రధానంగా విద్యార్థులలో దృష్టి లోపం లేకుండా చూడటమే ఈ పరీక్షల ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్ర మంలో పారా మెడికల్ ఆఫీసర్ ఆప్తమాలిక్, ఆసిస్టెంట్లు రమీల, ధర్మేంద్ర, కడివరన్, ఆశ వర్కర్ జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా గ్రీవెన్స్‌కు పేర్లు నమోదు అవకాశం

ప్రజాశక్తి -గుడిపల్లి : రైతు భరోసా కు సంబంధించి మరొకసారి అర్హత ఉన్న రైతులు కొత్తగా రైతు భరోసా కు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గ్రీవెన్స్ కి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆర్‌బికెలలో గ్రీవెన్స్ నిర్వహిస్తారని రైతులందరూ వారివారి పట్టాదారు పాసు పుస్తకానికి వారి వీఆర్‌వోతో ఆధార్ కార్డ్ నెంబర్, ఫోన్ నెంబర్ ను లింక్ చేసుకుని 1 బి ప్రింట్ తీసుకొని అదేవిధంగా బ్యాంకులో వారి బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ కార్డు లింక్ చేసి ఎన్ పి సి ఐ లింకు చేసుకోవాలని సూచించారు. అనంతరం 1 బి బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారుపాసు పుస్తకం ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు తీసుకొని మీ సంబంధిత రైతు భరోసా కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాల్సిందిగా , ఈ అవకాశాన్ని అర్హత ఉన్న రైతులందరూ కూడా ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. రైతు భరోసా గ్రీవెన్స్ కొత్తగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ముగిసిన డ్రైనేజీల నిర్మాణం

ప్రజాశక్తి- గంగవరం:మండల కేంద్రం గంగవరం సాయి నగర్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయినట్లు సర్పంచ్ చంద్ర మ్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగవరం మేజర్ పంచాయతీ కావడంతో ఒక్కొక్క వార్డు పరిధిలోని సమస్యలను గుర్తించి వెంటనే పనులు పూర్తి చేసి ఆ ప్రాంతానికి చెందిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆమె అన్నారు. ముఖ్యంగా గంగవరం పంచాయతీలో ప్రతి ప్రాంతం లోనూ తాగునీటి సమస్య లేకుండా ఇప్పటికే పైపులైన్లు బిగిం చామని, సిసి రోడ్లు పనులు పూర్తి చేశామని ఆమె పేర్కొన్నారు.

బాల బాలికలకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి -పలమనేరు: స్కూల్ గేమ్ ఫెట్టరైషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జి ఎఫ్) మండలంలో ని 14, 17 ఏళ్ల లోపు బాల బాలికల సెలక్షన్ కం టోర్నమెంట్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పలమనేరు మండలం లో మండల విద్యాశాఖ అధికారులు పి లీలరాణి, సి బాలసుందర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఈ నెల 14 , 16వ తేదీలలో నిర్వహించాలని మండలంలోని ఫిజికల్ డైరెక్టర్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పలమనేరు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు అర్హులులని, ఇందులో జూనియర్ , సీనియర్ బాలికలకు భాగంలో పాల్గొనవచ్చని తెలిపారు. పాల్గొన్న విద్యార్థులు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పలమనేరులో 14 సంవత్సరాల లోపు 1-1-2010 పైన వయసు కలిగి ఉండాలని, 17 లోపు 1-1-2007 పైన వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులు 14వ తేదీ ఉదయం 10 గంటలకు బాల బాలికలు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పలమనేరులో హాజరు కావాలి. ఈ సమావేశంలో ఎంఈఓ లు పి లీలా రాణి, బాలసుధారం, మండలో ఉన్న అన్ని హై స్కూల్స్ పిడిలు పాల్గొంటారని ఇతర సందేహాలకు 9441617950,9492068737ఫోను నెంబర్లు సంప్రదిం చాలన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం : మండలంలోని 49, కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో భారత ప్రభుత్వ వినియోగదారుల సంబంధాలు ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ వారు పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వస్తువులు కొనుగోలు చేసే ముందు నాణ్యత పరిమాణాలను అనగా ఐ.ఎస్.ఐ.మార్క్ చూసుకుని కొనాలని కలుషిత ఆహార వస్తువులను వినియోగిం చడం వల్ల కలిగే అనర్థాలను,ఆనారోగ్య పరిస్థితులను గురించి రాష్ట్ర పరిశీలకులు యుగంధర్ రెడ్డి జడ్పీహెచ్ఎస్ కాణిపాకం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పిల్లలకు విశీదీకరించారు. ఈ కార్యక్రమంలో ధనంజయులు, రెడ్డప్ప నాయుడు, చండీప్రసాద్, డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: జెసి

ప్రజాశక్తి -సోమల: ప్రజల అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి జెసి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి వచ్చిన ప్రతి అర్జీ కూడా పూర్తిస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టేందుకు విధివిధానాలు ఆదేశించారని జిల్లా స్థాయిలో జరిగే స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి ప్రతి సోమవారం అర్జీలు స్వీకరిస్తామని అయితే ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి బుధ, శ క్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరిస్తామని ఆయన తెలిపారు. దీనివల్ల ప్రజా సమస్యలు మండల స్థాయిలోనే అప్పటి కప్పుడు పరిష్కారం అయ్యే వాటిని పరిశీలించి పరిష్కరిం చడం మిగిలిన వాటికి సమయం కేటాయించి పరిష్కారం చూపుతామన్నారు. ముఖ్యంగా ప్రతి అర్జీని నాణ్యతా పరంగా పరిశీలించి పరిష్కరించాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ,డ్వామా, పీడీలు తులసి, గంగా భవాని, వ్యవసాయ అనుబంధ శాఖ ల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఈ ఉమామహేశ్వర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్య లక్ష్మీ, డిపిఓ లక్ష్మీ, డి ఎల్ డి ఓ రవి కుమార్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పలమనేరు ఆర్డిఓ శివయ్య, ఇంఛార్జి తహశీల్దారు మాధవ రాజు,ఎం పి డి ఓ నాగరాజు,ఎం పి పి ఈశ్వరయ్య, సర్పంచ్ రాజేశ్వరమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యకు, వైద్యాభివృద్ధికి పెద్ద పీట

-డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజాశక్తి -కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. కత్తెరపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సర్పంచ్ నవీన ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు దైవాంస సంభూతులని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సౌకర్యాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలన్నారు. రోగుల పట్ల వైద్య సిబ్బంది స్నేహ భావంగా మెలిగి వైద్యం అందించా లన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి వైద్య సిబ్బం దితోముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో వైద్యాధి కారులు డాక్టర్ గోపినాథ్, డాక్టర్ యూసఫ్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ హేమశ్రీ, ఎంపీపీ లత బాలాజీ, వైస్ ఎంపీపీ కార్తీన్‌రెడ్డి, కృష్టారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, లోకనాథ నాయుడు, నాయకులు, వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి -సోమల: ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని బుధవారం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. సోమల, ఇరికిపెంట పంచాయ తీలలోఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను చేశారు. రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని రైతులు తమ వ్యవసాయ పొలాలలో అభివృద్ధి పనులను చేసుకోవడం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపాధి హామీ ద్వారా సద్వినియోగం చేసుకో వాలని కోరారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగి ఆసక్తి ఉన్న రైతులు అర్హ ఎకరా నుండి ఐదు ఎకరాల లోపు మునగ సాగు చేసే అవకాశం ఉపాధి హామీ ద్వారా కల్పించబడుతోందని ఇందుకోసం ఆయా పంచాయతీల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు జాబ్ కార్డ్, ఆధార్ కార్డు, 1బి, రేషన్ కార్డ్, ఫోటోలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దినకర్, జెఈ రెడ్డప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ

ప్రజాశక్తి -పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లికోటూరులో జరుగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను బుధవారం పరిశీలించారు ఇందులో భాగంగా ప్రతి గర్భవతికి పౌష్టికాహార ఆవశ్యకతను తెలిపారు. అన్ని ప్రోటీన్స్ విటమిన్స్ మినరల్స్ అందున్నట్లుగా ప్రతి గర్భవతి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, క్రమం తప్పక డాక్టర్ చెకప్ లను తీసుకొని వారి సూచనలు సలహాలను తీసుకోవాలని సాయంత్రం తప్పనిసరిగా ఇంటికి మెస్ బిగించుకొని దోమకాటు నుండి నివారణ పొందాలని, ఐదు సంవత్సరంలోపు పిల్లలు వృద్దులు బాలింతలు గర్భవతులు నిద్రించినప్పుడు తప్పక దోమతెరలు వారాలని దోమ కాటు నుండి నివారణ పొందాలన్నారు. ఏవైనా సందేహాలుంటే 30వ తేదీ పైన జరుగు మెడికల్ క్యాంపులలో వారి సమస్యలకు చికిత్స ,సలహాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంద్రాణి, ఆశాకార్యకర్తలు ఉమా, గీత, అనిత పాల్గొన్నారు.

రైతు పొలంలో చెట్లు నరికి వేత

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం: మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామపంచాయతీ పాతపాలెం గ్రామానికి చెందిన పొలంలో చెట్లు నరికివేతకు గురయ్యాయి . ఇందుకు సంబంధించి బాధ్యుడు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ షేక్షావలి విచారణ చేపట్టారు .ఇందుకు సంబంధించి రైతు చెప్పిన కథనంమేరకు.. మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామపంచాయతీ పాతపాలెం గ్రామానికి చెందిన రైతు చిరంజీవి లక్ష్మి దంపతులు పాతపాలెం రెవెన్యూ లెక్క దాఖలు సర్వేనెంబర్ 102 లో ఒక ఎకరా పంట పొలం ఉంది. ఈ పంట పొలంలో కొబ్బరి25చెట్లు ,మామిడి30 చెట్లు ,సపోటా4 చెట్లు, టేకు20 చెట్లు ,వేప2 చెట్లు నాటి పెంచుతూ అందులో అంతర పంటగా వేరుశనగ పండిస్తున్నారు. ప్రస్తుతం వేరుశనగ కోత దశలో ఉంది. అదే గ్రామానికి చెందిన వెంకటేష్ను అను మానం గా వ్యక్తం చేస్తూ ఈ దంపతులు ఫిర్యాదు చేశారు .గతంలో వెంకటేష్ ఓ వివాదంలో చిక్కు కున్నారు. గ్రామ న్యాయం కోసం రచ్చబండ దగ్గర గ్రామస్తులు తో కలిసి పంచాయతీ ఏర్పాటు చేశారు. అప్పుడు ఆ గ్రామస్తులు సహాయ సహకారంతో దోషిగా పరిగణిస్తూ తీర్పు ఇచ్చారు. దీన్ని మనసులో పెట్టుకొని మంగళవారం రాత్రి రైతు చిరంజీవి పంట పొలంలో ఉన్న చెట్లను నరికి వేసినట్లు అనుమానంతో బాధిత రైతు ఎస్ఐకి తెలిపారు. తమకు న్యాయం చేయాలని రైతు ప్రాధేయపడ్డాడు.

ప్రతి గ్రామం..అభివృద్ధి పథం: మంత్రి రోజా

ప్రజాశక్తి--నగరి : 'ప్రతి గ్రామం.. అభివృద్ధి పథంలో నడుస్తోందని ప్రస్తుత ప్రభుత్వంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలే ఇందుకు తార్కాణమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం మండలంలోని దామరపాకం గ్రామంలో ఒకే ప్రాంగణంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.8 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ అంటూ రూ.90 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమె ప్రారంభించారు. ఇంతటి అభివృద్ధిని తమ గ్రామానికి చేసిన మంత్రికి స్థానికులు గజమాలలు, దుశ్శాలువలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల చెంతకే పాలనను జగనన్న తీసుకువెళ్లా రన్నారు. గ్రామంలోని రైతులకు పరిపాలనకు సంబంధిత సమస్యల పరిష్కారానికి సచివాలయం, వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారానికి రైతుభరోసా కేంద్రం, ఆరోగ్య రక్షణకు వెల్‌నెస్ సెంటర్, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటివద్దకే వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ఎంపీపీ కన్నియప్ప, డిల్లి, ఎంపీటీసీ జ్యోతి, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, పీఆర్ డీఈ సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు వైద్య సేవలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గడపగడపకు వైద్య సేవలు అందినట్లవ్వాలని ఇన్‌చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యా లయంలో గడప గడప కు వైద్యం కార్యక్రమం తుం బ కుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగ ల్ రాయల్ ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించాలని ఉద్దేశంతో గడపగడపకు వైద్య సదుపాయం అందిస్తు న్నారని గ్రామంలోని పాఠశాలలో వైద్య సమావేశాలు నిర్వహించి ప్రతి గడపకు వెళ్లి గృహాల్లోని వారి వివరాలు సేకరించి అనారోగ్యం బారిన ఉన్న వారిని గుర్తించాలని వారికి ఇంటి వద్ద వైద్యం అందించాలన్నారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ అనిల్ కుమార్, డాక్టర్ రమేష్, ఎంపీహెచ్‌వో రమేష్, రమాదేవి, హరికృష్ణ, వైద్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవ పై అవగాహన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశా నుసారం ఆయుష్మాన్ భవ కార్యక్రమంపై సర్పంచ్ చిన్న బుడ్డమ్మ ఆధ్వర్యంలో నెల్లిపట్ల పంచా యతీలో అవగాహన కల్పిం చారు. సావిత్రి హెల్త్ ఎడ్యుకే టర్, లీలా సి హెచ్ ఓ మాట్లా డుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు మానసిక వ్యాధుల మొదలగు పరీక్షలు జరిపి మందులు ఇస్తామని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్న బుడ్డమ్మ, ఉప సర్పంచ్ నిరంజన్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ విజయ చందర్, సచివా లయ సిబ్బంది ఏఎన్ఎం రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-రొంపిచెర్ల:మండల పరిధిలోని పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెడ్డి శేఖర్ రాజు బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం వేలూరు సీఎం సి ఆసుపత్రికి మంగళవారం తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతునికి భార్యకుమారుడు,కుమార్తె ఉన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- పులిచెర్ల:పులిచెర్ల మండలం కమ్మపల్లి చెందిన ఓ వ్యక్తి మన స్థాపంతో మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు... కమ్మపల్లికి చెందిన సంద్ర వెంకటపతి నాయుడు(60) కు భార్య పదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. మృతుడికి ఇద్దరు కుమార్తెలు కాగా ఒక కుమార్తెకు పెళ్లికాక మరో కుమార్తె సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తోంది. మృతుడు వెంకటపతి నాయుడు ఇటీవల ఒంటరి జీవితంతో బాధపడేవారన్నారు. ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురైన వెంకటపతి నాయుడు మంగళవారం రాత్రి గ్రామానికి సమీపంలో ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమార్తె ఆలేఖ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలి: సిహెచ్‌వో

ప్రజాశక్తి -యాదమరి: సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచిం చారు. బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యాదమర్రిలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ మాట్లాడుతూ మాతా శిశు మరణాలు సంభవిం చకుండా ఉండాలంటే వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ విషయాన్ని ఆరోగ్య శాఖ సిబ్బంది దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించే దిశగా ముందుకు సాగా లన్నారు. వ్యాక్సిన్ ఎవరెవరు వేయించుకోవాలన్న విషయాన్ని ముందు రోజే గుర్తించి ఆశాల ద్వారా వ